## పోలీసు ఉద్యోగాల నియామకం కోసం శారీరక దారుఢ్య శిక్షణకు

# దరఖాస్తులకు ఆహ్వానం

**శామ్, నవంబర్04(కెరటం ప్రతినిధి)**

సింగరేణి సేవ సమితి ఆధ్వర్యములో కొత్తగూడెం ఏరియా సింగరేణి ఉద్యోగుల, మాజీ ఉద్యోగుల పిల్లలకు, స్థానిక భూ నిర్వాసిత, పరిసర గ్రామాల నిరుద్యోగ యువతీ యువకులకు పోలీస్ నియామక ఉద్యోగాలు సాధించ దానికీ సింగరేణి సేవ సమితి కొత్తగూడెం ఏరియా ఆధ్వర్యములో శారీరక దారుఢ్యమ్ కోసం ఉచిత శిక్షణ ఇవ్వనున్నట్లు కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ శ్రీ జక్కం రమేశ్ గారు తెలియజేసినారు. తెలంగాణ రాష్ట్ర పోలీసు రిక్రూట్మెంట్ బోర్డు ఇటీవల నిర్వహించిన సబ్ ఇన్స్పెక్టర్, పోలీసు కానిస్టేబుల్ విభాగములోని వివిధ ఉద్యోగాల ప్రాధమిక వ్రాత పరీక్షలలో అర్హత సాధించిన



వారికి అనుభవజ్ఞులైన శిక్షకులచే శారీరక దారుఢ్య శిక్షణ కొరకు ప్రొఫెసర్ జయశంకర్ గ్రౌండ్, గౌతంపూర్ నందు 45 రోజుల పాటు ఉచిత శిక్షణ ఇవ్వడం జరుగుతుంది అని తెలిపినారు. ఈ అవకాశాన్ని అర్హత సాధించిన యువతి యువకులు సద్వినియోగం చేసుకోవాలని తెలియజేసినారు. కావున అర్హత సాధించిన అభ్యర్థులు తమ పూర్తి వివరాలతో ధరకాస్తు చేస్తూ, దానితో ఆధార్ కార్డ్ జిరాక్స్, 2 పాస్ పోర్ట్ సైజ్ ఫోటోలతో పాటు ప్రిలిమినరీ పరీక్షలో క్వాలిఫై అయిన ధృవీకరణ పత్రం జిరాక్స్ తో ఈ నెల 07 వ తేదీ లోపు కొత్తగూడెం ఏరియా జి.ఎం. కార్యాలయములోని పర్సనల్ డిపార్ట్మెంట్ నందు సింగరేణి సేవ సమితి కో-ఆర్డినేటర్ కు అందజేయాలని తెలియజేసినారు.

## చెత్త సేకరణకు అలసత్వం లేకుండా

# ప్రత్యేక చర్యలు

- డిఆర్‌సిసి యూనిట్‌తో మున్సిపాలిటీకి ఆదాయం
- ఆదాయం పెరిగే విధంగా చెత్త సేకరణ జరగాలి
- చెత్త సేకరణ జరిగే విధంగా ప్రజలకు అవగాహన కల్పించాలి
- కొత్తగూడెం మున్సిపల్ చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మి
- స్థానిక కౌన్సిలర్ డిఆర్‌సిసి వర్మి కంపోస్ట్ యూనిట్ పర్యవేక్షించిన చైర్‌పర్సన్



**శామ్, నవంబర్04(కెరటం ప్రతినిధి)**

చెత్త సేకరణకు అలసత్వం లేకుండా ప్రత్యేక చర్యలు తీసుకుంటామని, డిఆర్‌సిసి యూనిట్‌తో మున్సిపాలిటీకి ఆదాయం పెరుగుతుందని, ఆదాయం పెరిగే విధంగా చెత్త సేకరణ జరగాలని, చెత్త సేకరణ జరిగే విధంగా ప్రజలకు అవగాహన కల్పించాలని కొత్తగూడెం మున్సిపల్ చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మి అన్నారు. కొత్తగూడెం డి ఆర్ సి సి డ్రై రిసోర్స్ కలెక్షన్స్ సెంటర్ పొడి వనరుల సేకరణ కేంద్రాన్ని స్థానిక మూడో వార్డు కౌన్సిలర్ పరమేష్ యాదవ్‌తో కలిసి కొత్తగూడెం మున్సిపల్ చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మి తనిఖీ చేశారు. కొత్తగూడెం మున్సిపాలిటీ మూడో వార్డులో ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు, జిల్లా కలెక్టర్ అనుదీప్ ఆదేశాల మేరకు కోటి రూపాయల డిఎంఎఫ్ నిధులతో ఏర్పాటు చేసిన తడి పొడి వ్యర్థ సేకరణ కేంద్రాన్ని ముఖ్యఅతిథిగా పాల్గొని ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు ప్రారంభించిన డిఆర్‌సిసి కేంద్రాన్ని మూడవ వార్డు కౌన్సిలర్ పరమేష్ యాదవ్‌తో కలిసి చైర్‌పర్సన్ కాపు సీతాలక్ష్మి పర్యవేక్షించారు. అనంతరం మూడవ వార్డులో ఏర్పాటుచేసిన వర్మి కంపోస్టింగ్ యూనిట్ పురపాలక సంఘం కొత్తగూడెం యూనిట్ పర్యవేక్షించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తడి పొడి వేరు చేసే వర్మి కంపోస్టింగ్ యూనిట్ డిఆర్‌సిసి కౌన్సిలర్ పరమేష్ యాదవ్ పట్టుబట్టి మూడో వార్డులో ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు, కలెక్టర్ అనుదీప్, చైర్పర్సన్ కాపు సీతాలక్ష్మి సహకారంతో ఏర్పాటు చేయడం జరిగింది. దీని ద్వారా మున్సిపాలిటీకి ఆదాయం పెరిగే విధంగా చెత్త సేకరణ జరగాలని, ఎక్కడ అలసత్వం వహించకుండా సిబ్బంది తగు చర్యలు తీసుకోవాలని ఇంకా ఎక్కువ చెత్త సేకరణ జరిగే విధంగా ప్రజలకు అవగాహన కల్పించాలని త్వరలో సమీక్ష సమావేశం కూడా నిర్వహించడం జరుగుతుందని వారు అన్నారు. గతంలో డంపింగ్ యార్డ్ రామవరంలో ఉండేదని ప్రజలకు శ్వాసకోస ఇబ్బందులు వ్యాప్తి చెందుతున్నందున కౌన్సిలర్ పరమేష్ యాదవ్ తోటి కౌన్సిలర్ల సహకారంతో డంపింగ్ యార్డ్ ని ఇక్కడికి తరలించి కోటి రూపాయలతో డిఆర్సిసిని ఏర్పాటు చేసి మున్సిపాలిటీకి ఆదాయం చేకూరే విధంగా చేయడం జరిగిందన్నారు. డిఆర్‌సిసి ప్రాంగణంలో గ్రీనరీని పరిశీలించి వంగిపోయిన మొక్కలను కర్ర సహాయంతో నిలబెట్టాలని ,చుట్టూ పాదులు తీసి అడవిని తలపించే విధంగా మొక్కలు పెంచాలని చుట్టూ పెంచింగు వేసే విధంగా చర్యలు చేపట్టాలని వారు అన్నారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.





## అండర్ గ్రౌండ్ బ్రిడ్జి డ్రైన్ నిర్మాణ పనులను ప్రారంభించిన కౌన్సిలర్ బండారి

**శామ్, నవంబర్04(కెరటం ప్రతినిధి)**

గత ఎన్నో సంవత్సరాలుగా వర్షాకాలంలో అండర్ బ్రిడ్జి దగ్గర వర్ష కాలంలో నీటితో నిండిపోయి వాహనదారులకు, పాదచారులకు రాకపోకలు నిలిచిపోవడం జరుగుతున్న దృష్ట్యా ఇబ్బందులు పడుతున్నారని స్థానిక కౌన్సిలర్ రుక్మాంగదర్ బండారి ఎమ్మెల్యే వనమా దృష్టికి తీసుకెళ్లడంతో ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు.. ప్రత్యేకంగా డ్రైన్ నిర్మాణానికి 50 లక్షల రూపాయలు మంజూరు చేసినారు. ప్రజలు ఇబ్బందులు పెట్టుకొని యుద్ధ ప్రాతిపదికన శంకుస్థాపన చేసిన డ్రైన్ నిర్మాణ పనులను మున్సిపల్ కమిషనర్ నవీన్ స్థానిక కౌన్సిలర్ బండారి పనులను పరిశీలించి నాణ్యత తో నిర్మించాలని,అనుకున్న సమయానికి డ్రైన్ నిర్మాణం పూర్తి చేయాలని స్థానిక కౌన్సిలర్ బండారి మరియు కమిషనర్ నవీన్ కాంట్రాక్టర్ నీ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ నవీన్, స్థానిక కౌన్సిలర్ రుక్మాంగదర్, టౌన్ ప్లానింగ్ ఆఫీసర్ ప్రభాకర్,కాంట్రాక్టర్ పాల్గొన్నారు.





## మెడికల్ కిట్లు పంపిణీ చేసిన బండారి

**శామ్, నవంబర్04(కెరటం ప్రతినిధి)**

కొత్తగూడెం మున్సిపాలిటీ పరిధిలోని 35 వార్డులో రాష్ట్రంలో 30 ఏండ్లు పైబడిన వారికి నాన్ కమ్యూనికబుల్ డిసీజ్ (అసాంక్రమిక వ్యాధులు) ఉన్న వారికి రాష్ట్ర ప్రభుత్వం ఉచితంగా మందులతో కూడిన కిట్లను స్థానిక కౌన్సిలర్ రుక్మాంగదర్ బండారి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బండారి మాట్లాడుతూ బీపీ, షుగర్ ఉన్నవారికి నయా పైసా ఖర్చు లేకుండా టిఆర్ఎస్ ప్రభుత్వం మందులు పంపినీ చేయడం సంతోషంగా ఉందని వ్యాధిగ్రస్తులు తెలిపారు. నిరక్షరాసులు సైతం సులువుగా తెలుసుకునేలా కిట్లు ప్రత్యేకంగా విభాగాలు ఏర్పాటు చేసి మందులను వేరువేరుగా ఉంచి వృద్ధులకు అనుకూలంగా ఉండేలా వీటిని ఒక బ్యాగ్ రూపంలో అంద చేయడం జరిగిందని బండారి తెలిపారు. రోగులకు ఆర్థిక భారం లేకుండా నెల మందులను కిట్ల రూపంలో అందించిన కెసిఆర్ ప్రభుత్వం అని బండారి తెలిపారు. ఈ కార్యక్రమంలో పిహెచ్ఎన్ సూపర్వైజర్ లక్ష్మి, హెచ్ వి నిర్మల, ఆశ వర్కర్లు గంగా, సుశీల, ఏఎన్ఎంలు జ్యోతి, సమ్మక్క, టీబీ సూపర్వైజర్ కృష్ణవేణి, అంగన్వాడి టీచర్లు జ్యోతి, సుభద్ర ,షబానా తదితరులు పాల్గొన్నారు.